# లయన్ అరిగపూడి కృష్ణ కుమారి గారి  సంస్మరణ సభ



ఆంధ్రజ్యోతి
5
హైదరాబాద్
నగర వార్తలు
సోమవారం 5 ఆగస్టు 2024





కృష్ణకుమారికి నివాళులర్పిస్తున్న జనార్దనమూర్తి తదితరులు

## విజయకుమార్-కృష్ణకుమారి సేవలు మరిచిపోలేం

చిక్కడపల్లి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సంఘసేవకు

ఈనాడు
హైదరాబాద్
HMDA
సోమవారం ఆగస్టు 5, 2024
7



## కృష్ణకుమారి సేవలు ఎనలేనివి

గాంధీనగర్, న్యూస్‌టుడే: సంఘ సేవకురాలు అరిగపూడి కృష్ణకుమారి సంస్మరణ సభ త్యాగరాయ గానసభ నిర్వహణలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాన సభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి మాట్లాడారు. తన భర్తతో కలిసి కృష్ణకుమారి.. అనేక కళా సంస్థలకు, పేదలకు ఆర్థిక చేయూతనివ్వడంలో ముందుండేవారని గుర్తు చేశారు.

*"The memorial meeting for prominent social worker Arigapudi Krishnakumari was held on Sunday under the auspices of the Tyagaraya Gana Sabha. The president of the Sabha, Kala Janardhanamurthy, spoke about the significant contributions of the couple Arigapudi Vijay Kumar and Krishnakumari in serving artistic organizations and the poor."*

హైదరాబాద
వార్త

## ప్రముఖ సంఘ సేవకురాలు అరిగపూడి కృష్ణకుమారి సంస్మరణ సభ

**చిక్కడపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ప్రముఖ సంఘసేవకురాలు అరిగపూడి కృష్ణకుమారి సంస్మరణ సభ ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముందుగా కృష్ణకుమారి చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం నివాళులు అర్పించే కార్యక్రమం జరిగింది. కళావిఎస్.జనార్దనమూర్తి మాట్లాడుతూ కళా సంస్థలకు, పేదలకు సేవచేయడంతో అరిగపూడి విజయకుమార్-కృష్ణకుమారి దంపతులు చేసిన సేవ ఎంతో గొప్పదన్నారు. ముఖ్యంగా త్యాగరాయ గాన సభకు వీరువురుచేసిన సేవ తాము ఎన్నటికి మరిచిపోమని అన్నారు. విజయ కుమార్ భార్య కృష్ణకుమారి ఆరు నెలలుగా కోమాలో ఉన్నా కూడా ఆత్మ విశ్వాసంతో ఆయన చేసిన సేవ ఎంతో గొప్పదన్నారు. కొన్ని వందల సాంస్కృతిక సంస్థలు నేడు నిర్విరామంగా కార్యక్రమాలు నిర్వహించుకుంటు ముందుకు సాగుతున్నాయంటే అందుకు ప్రధాన కారణంగా డాక్టర్ అరిగపూడి విజయ కుమార్ సహాయం మాత్రమేనని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అరిగపూడి విజయకుమార్ నుంచి సహాయం పొందని సాంస్కృతిక సంస్థ లేదని అన్నారు. అరిగపూడి విజయకుమార్ దాతృత్వం ఎంతో గొప్పదన్నారు. ఈ సభలో ప్రముఖ పారిశ్రామికవేత్త, అరిగపూడి కృష్ణకుమారి భర్త అరిగపూడి విజయకుమార్, కుమారుడు సుమిత్‌తో ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళావిఎస్.జనార్ధనమూర్తి మాట్లాడుతూ కార్యక్రమంలో వంశీ రామరాజు, మద్దాళి రఘురామ్, మాస్టార్జీ, రవి, శ్రీరామ్‌వత్తి, గాయకుడు దుర్గాప్రసాద్, ఎస్.బి.సుధాకర్, రమేశ్, వైఎస్.రామకృష్ణ, గిరి, లలిత, మల్లెల వసుంధ, సుజా రమణ, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

www.manatelangana.news
మన తెలంగాణ
హైదరాబాద్
సోమవారం 5, ఆగస్టు 2024
పేజీలు 9



**మన తెలంగాణ/కాచిగూడ:** ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళార విందం నిర్వహణలో శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా మారుతీ కళా వేదిక పై నాటి,నేటి సినీ గీతాలు వర్ధమాన ప్రవర్థమాన గాయనీ గాయకులు మధురం గా గానం చేశారు. దయా సాగర్, నందు, భార్గవి, చంద్రిక, సిరని, సబిత, సరిత తదితరులు బాలు, చిత్ర వాణీ జయరాం తదితరులు సినిమాలో పాడిన పాటలు ఆలపించారు. ప్ర త్యేకించి సంస్థ నిర్వాహకుడు రామ్ కుమార్ సహా గాయణులతో పాడిన మేటి పాటలు ప్రేక్షకుల్లో ఉషారు నిచ్చాయి.

*Lion Sri Kala Janardhanamurthy mentioned that the service rendered by the couple to the Tyagaraya Gana Sabha would never be forgotten. He also noted that the main reason for the success and continuity of hundreds of cultural organizations today is the assistance provided by Lion Arigapudi Vijay Kumar. He stated that there is no cultural organization in the Telugu states that has not received support from Vijay Kumar. The event was attended by Vijay Kumar's son Sumit, family members, and prominent individuals such as Ramarao, Raghuram, Masterji, Ravi, Durgaprasad, SB Sudhakar, among others.*

నమస్తే తెలంగాణ
హైదరాబాద్
హైదరాబాద్ - మేడ్చల్
I | హైదరాబాద్, సోమవారం 5 ఆగస్టు 2024 | HYDERABAD



సంఘసేవకురాలు అరిగపూడి కృష్ణకుమారి సంస్మరణ సభ ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జరిగింది. గాన సభ అధ్యక్షుడు కళాజనార్ధన మూర్తి ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అరిగపూడి విజయ్‌కుమార్, మహరాజు, రామకృష్ణ, మాస్టార్జి పాల్గొన్నారు.

- ముషీరాబాద్




POWDER























"Your legacy will remain with us always."